225) ధన్యాసి

ప॥ దేవ నే నీయాధీనము దిక్కు దెస నాకు నీవే। సేవసేయకుండినా రక్షించ నీకు భారము॥

చ॥ ఆడివచ్చినబిడ్డని నపరాధి జేసి తల్లి। వోడక యన్నము పెట్టకుండవచ్చునా॥
వేడుకకాడు చిల్కకు వింతమాటలెల్లా నేర్పి। ఆడినట్టే యాడితేను అదలించవచ్చునా॥

చ॥ చిక్కినావు తొడకుమేది వచ్చేనంటే గొల్లడు। దుక్కక కావక పోదోలవచ్చునా।
యెక్కేగుఱ్ఱము గోళిగెనెనసి పైకొంటే రౌతు। తక్కక దాని జీకటితప్పు గొనవచ్చునా॥

చ॥ పతి బెండ్లాడినయాలు పక్కననుండి నిద్రించితే। కొతికి కాలానుభాగి గొనవచ్చునా।
తతి నేపనికి రాక తామసుడై వుండినా। గతియై శ్రీవేంకటేశ కావకుండవచ్చునా॥